epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 63 | గురువారం | 04.07.2024

## బచ్చన్నపేటలో
# భూపోరాటం
### పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తాం : సీపీఎం

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులోని 174 సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులు అందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేవరకు భూ పోరాటం కొనసాగుతుందని సీపీఎం స్పష్టం చేసింది. బుధవారం గుడిసే వాసుల జనరల్ బాడీ సమావేశం భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. - బచ్చన్నపేట, మన చౌరాస్తా

2 లో





# స్థల పరిశీలన

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో స్థల పరిశీలన చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్ నిర్మించేందుకు భూమి కేటాయించమని ప్రభుత్వ ఆదేశాలు జారీ అయినందున తలకాయల గుట్ట సర్వే నంబర్ 979, శివునిపల్లి రెవిన్యూ గ్రామ శివారులో సర్వేనెంబర్ 46 ప్రభుత్వ భూములను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు . అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. నాణ్యమైన గుడ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంది పప్పు ను పరిశీలిస్తూ నాణ్యమైన వస్తువులు సరఫరా జరిగేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## సేవ చేస్తేనే
# గుర్తింపు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

3 లో



# పట్టాలు ఇచ్చే వరకు భూపోరాటం


## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాశ్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులోని 174 సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులు అందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేవరకు భూపోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాశ్ తెలిపారు. బుధవారం రోజున గుడిసే వాసుల జనరల్ బాడీ సమావేశం భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఇళ్ల స్థలాల పంపిణీ వాగ్దానం ముఖ్యమైందని ప్రశ్నించారు. ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇంటి అద్దెలు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రజల కనీస అవసరాలైన కూడు, గూడు, నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 174 సర్వే నంబర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశాను. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్, బండ కింది బాల నారాయణ, వెంకటవ్వ, బాల్ రాజు, కరుణాకర్, రాములు, మధు ప్రసాద్ ,శోభ ,బుచ్చమ్మ, హరి, స్వర్ణ, మమత ,నిర్మల, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు

## విచారణ 8కి వాయిదా

హైదరాబాద్, మన చౌరాస్తా : తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణను హైకోర్టు జూలై 8కి వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకానంద, కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఎమ్మెల్యేలు దానం నాగేదందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. అయితే బుధవారం విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.



### 32కి చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య..

ఇప్పటి వరకు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 32కి చేరింది.



# నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు

**జనగామ, మన చౌరాస్తా :** నేడు నిర్వహించే విద్యాసంస్థల బంద్‌కు అన్ని విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. బుధవారం ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, టీజీవీపీ నేతలు విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6న నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడంపై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణమన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటుందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం, టీజీవీపీ ష్ర నాయకులు పిట్టల సురేష్, లింగాలఘణపురం అధ్యక్షులు ధీరజ్, జనగామ టౌన్ అధ్యక్షుడు కార్తీక్ పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ కు సహకరించండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్

**స్టేషన్ ఘన్ పూర్, మన చౌరాస్తా :** 'నీట్' పేపర్ లీకేజీకి కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టనున్న బంద్ కు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఏఐఎస్ఎఫ్ జనగామ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనస్ కోరారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యూఐ సంఘాల బాధ్యులు యూనస్, యాకన్న, జానీ విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రమేయంతోనే నీట్ పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయని ఆరోపించారు. ఇంత పెద్ద సమస్యపై పార్లమెంట్ లో చర్చ జరగకుండా కేంద్రం తప్పుదోవ పట్టిస్తుందన్నారు. లీకులకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నీల మహేష్,అఖిల్, మహ్మద్ రియాజ్, రాము పాల్గొన్నారు.



# లంబాడీలకు కెబినెట్‌లో స్థానం కల్పించాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్ర కెబినెట్ లో లంబాడీలకు స్థానం కల్పించాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు కోరారు. బుధవారం సరూర్‌నగర్‌లోని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఏడు నెలలు కావస్తున్న లంబాడి ప్రజలను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. త్వరలో జరిగే కెబినెట్ విస్తరణలలో లంబాడి ప్రజాప్రతినిధులుగా గెలిచినా వారికి గౌరవించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ పెట్టి ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కర్ణాటక రాష్ట్రం తరహా తెలంగాణ రాష్ట్రంలో తండా అభివృద్ధి బోర్డ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘురాం రాథోడ్, రేఖ్య నాయక్, భీంలాల్ పవార్, పరశురాం నాయక్, బలరాం నాయక్, గణేష్ నాయక్, పరమేష్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Local News



# పార్టీలకతీతంగా సేవ చేస్తేనే గుర్తింపు

**– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని, పార్టీలకతీంగా సేవ చేసే వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, వివిధ గ్రామాల ఎంపీటీసీలకు ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అంద జేశారు. ఈ కార్యక్రమానికి పల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో అధికారుల సహకారం మరువలేనిది అని ఎంపీపీ, జడ్పీటీసీ, పలువురుఎంపీటీసీలు అన్నారు. ఐదేండ్ల పదవీ కాలం ఎంతో సంతృప్తి ఇచ్చిందని జీవితకాలం గుర్తుండిపోతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుం



దన్నారు. కార్యక్రమంలో జనగామ జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, తహసీల్దార్ విశాలక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పుర్ణచందర్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాలొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# బాసర త్రిబుల్ ఐటీకి ఆదర్శ పాఠశాల విద్యార్థి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బాసర త్రిబల్ ఐటీకి ఆదర్శ పాఠశాల విద్యార్థి సెలక్షన్ అయినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృషవేణి తెలిపారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన మల్గ కుమార్, వాణి దంపతుల కుమారుడు మల్గ వరుణ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గానిలిచి బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భాంగా వరుణ్‌ను ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, కొన్నె గ్రామస్థులు అభినందించారు.



# లయన్స్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు జన్మదిన ము సందర్బంగా స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో 75 మంది అవసరార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణకుమార్ మాట్లాడుతూ అన్ని దానలలో కంటే అన్నదానం చాలా గొప్పదని, ఆకలితో ఉన్న నిరుపేదలకు ఆహారం అందించడం చాల తృప్తి ఇస్తుందని అన్నారు. క్లబ్ కార్యదర్శి వెర్రి వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బండ భిక్షపతి, పీఆర్పీ ఏనుగు నర్సిరెడ్డి, సభ్యులు దాసరి సుమన్, సూరారం రాజు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ జంక్షన్ల చెకింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ట్రాఫిక్ రద్దీని నియంత్రణ భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హనుమకొండ ప్రాంతంలో పలు ట్రాఫిక్ జంక్షన్లను క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ అధికారులతో పరిశీలించారు. ఇందులో భాగంగా బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా మర్కజీ పాఠశాల వద్ద మూసివేసిన ట్రాఫిక్ జంక్షన్ పరిశీలించారు. మర్కజీ జంక్షన్ వద్ద మూసి వేయడం ద్వారా కుమార్‌పల్లి మార్కెట్, ఈదుల వాగు, పెద్దమ్మగడ్డ ఆ క్రింది ప్రాంతాలకు వేళ్ళే వాహనదారులు మిషన్ హస్పటల్ వద్ద యూ టర్నన్ నుండి రాంగ్ రూట్ లో వాహనదారులు ప్రయాణిస్తుండంతో పాటు, నయీం నగర్ ప్రాంతంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని బ్రిడ్జ్ పనులు కోనసాగుతుందడంతో కెయూసి వైపు వేళ్ళే వాహనదారులకు మర్కజీ జంక్షన్ వద్ద డివైడర్‌ను మూసి వేయడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురౌవుతున్నట్లుగా పోలీస్ అధికారులకు పలు విన్నపాలు రావడంతో దీనిపై స్పందించిన పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో మర్కజీ జంక్షన్ పరిశీలించారు. ఈ జంక్షన్ తిరిగి పున:ప్రారంభించడం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కలిగే సానుకూల పరిణామాలపై పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ప్రస్తుత స్థితిగతుల దృష్ట్యా వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకోని మర్కజీ జంక్షన్ వద్ద మూసి డివైడర్లను తోలిగించాల్సింది గా పోలీస్ కమిషనర్ అధికారులకు అదేశించడంతో పాటు, ఈ జంక్షన్ నుండి ప్రయాణించే వాహనాల సంఖ్య దృష్టిలో వుంచుకోని ఈ జంక్షన్ వద్ద విధులు నిర్వహించేందుకుగాను ఏ.ఆర్ పోలీస్ సిబ్బందిని వినియోగించుకోవాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సీపీ వెంట ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు షూకూర్, నాగబాబు, హనుకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్ ఉన్నారు.

# విజయ్, రష్మిక మరోసారి..

**మన చౌరాస్తా, సినిమా :** విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తొలిసారి జంటగా నటించిన చిత్రం 'గీత గోవిందం'. ఈ సినిమాతోనే ఇద్దరూ బాగా ఫేమస్ అయ్యారు. టాలీవుడ్‌లో టాప్ స్టార్స్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ జంటగా నటించిన చిత్రం 'డియర్ కామ్రేడ్'. ఇందులోను రష్మిక - విజయ్ జోడికి మంచి పేరొచ్చింది. అయితే ఈ సినిమా యావరేజ్ గా నిలిచింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించాల్సి ఉండేది. అయితే కొన్ని కారణాలతో ఆ పాత్రను మృణాల్ ఠాకూర్‌కి ఇచ్చారు. ఇప్పుడు 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సాంకృత్యాన్ కొత్త సినిమా కోసం సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో రష్మిక మందన్న, విజయ్‌లను హీరో, హీరోయిన్లుగా తీసుకోవాలని భావిస్తున్నాడట. రాహుల్ దర్శకత్వం వహించనున్న కొత్త సినిమాలో కథానాయిక పాత్ర రాయలసీమ ప్రాంత నేపథ్యంలో సాగనుంది. రష్మిక మందన్న ఇప్పటికే 'పుష్ప' సినిమాలో అలాంటి పాత్ర చేసింది. దీంతో రాహుల్ తన కొత్త సినిమాలో ఆ పాత్రను రష్మిక మందన్న చేస్తే బాగుంటుందని చిత్ర బృందం భావించింది. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి విజయ్ దేవరకొండ కానీ, రష్మిక మందన్న కానీ ఎలాంటి అధికారిక సమాచారం లేదు.